| Roll No. | | | | | | | | | | | | Serial No. of Q. C. A. B. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 63 ]
Total No. of Questions : 63 ]

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 24
[ Total No. of Printed Pages : 24

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L** **ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು**

**Code No. : 04-L** **Subject : First Language — TELUGU**

ದಿನಾಂಕ : 18. 06. 2013 ] [ Date : 18. 06. 2013
ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.
ಪರಮಾವಧಿ ಅಂಕಗಳು : 125 ] [ Max. Marks : 125

**FOR OFFICE USE ONLY**

| Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | | 14. | | 27. | | 40. | | 53. | |
| 2. | | 15. | | 28. | | 41. | | 54. | |
| 3. | | 16. | | 29. | | 42. | | 55. | |
| 4. | | 17. | | 30. | | 43. | | 56. | |
| 5. | | 18. | | 31. | | 44. | | 57. | |
| 6. | | 19. | | 32. | | 45. | | 58. | |
| 7. | | 20. | | 33. | | 46. | | 59. | |
| 8. | | 21. | | 34. | | 47. | | 60. | |
| 9. | | 22. | | 35. | | 48. | | 61. | |
| 10. | | 23. | | 36. | | 49. | | 62. | |
| 11. | | 24. | | 37. | | 50. | | 63. | |
| 12. | | 25. | | 38. | | 51. | | × | |
| 13. | | 26. | | 39. | | 52. | | × | |

| | | | |
|---|---|---|---|
| | | ***Total Marks*** | |
| **Total Marks in words** | | **Grand Total** | |

| | | | |
|---|---|---|---|
| 1. ✓ | | | |
| 2. ✓ | | ✓ | ✓ |
| *Signature of Evaluators* | *Registration No.* | *Signature of the Deputy Chief* | *Signature of the Room Invigilator* |

[ Turn over

సామాన్య గమనికలు :

i) ఈ ప్రశ్నతో కూడిన పుస్తకములో లక్ష్యాధారిత మరియు విషయాధారిత మాదిరి గల మొత్తము 63 ప్రశ్నలున్నవి.

ii) ప్రతియొక్క లక్ష్యాధారిత మాదిరి ప్రశ్నకు జవాబులను రాయుటకు స్థలము నివ్వబడినది. సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన స్థలములో క్రమాక్షరము తోడ పూర్ణ జవాబులను రాయవలెను.

iii) విషయాధారిత మాదిరి ప్రశ్నల జవాబులకు తగినంత ఖాళీ స్థలము నివ్వబడినది. జవాబులను తగిన స్థళములలోనే రాయవలెను.

iv) లక్ష్యాధారిత మాదిరి మరియు విషయాధారిత మాదిరి ప్రశ్నలకు ఇచ్చిన సూచనలను అనుసరించవలెను.

v) విద్యార్థులు పెన్సిల్‌తో జవాబులను రాయరాదు. పెన్సిల్‌తో రాసిన జవాబులను మూల్యాంకనమునకు పరిగణించబడదు (గ్రాఫులు, రేఖాపటములు మరియు భూపటములను వదలి ).

vi) బహు-ఎన్నిక, ఖాళీ స్థలములను పూరించునది, జతపరచు ప్రశ్నల విషయములో తుడిచి రాయునది/దిద్ది రాయునది/గుర్తుపెట్టునది చేసినచో మూల్యాంకనమునకు అనర్హమగును.

vii) ప్రశ్న పత్రికను చదువుట కోసం 15 నిమిషాల కాలావకాశము ఇవ్వబడినది.

ఈ కింది ప్రశ్నలకు నాల్గేసి పర్యాయ జవాబులను ఇవ్వబడినది. వాటిలో అతి సూక్తమైన పూర్ణ జవాబును ఎన్నుకొని, ఇచ్చిన స్థలములోనే క్రమాక్షరము తోడ పూర్ణ జవాబును రాయుము :

$15 \times 1 = 15$

1. 'ముదము' — ఈ పదానికి అర్థమేది ?

(ఎ) సంతోషము (బి) దుఃఖం

(సి) కష్టము (డి) నష్టము

జవాబు : ______________________

2. పలుకు, మాట — అను పర్యాయ పదమిచ్చు పదమేది ?

(ఎ) రాణి (బి) వాణి

(సి) పాణి (డి) వేణి

జవాబు : ______________________

3. శీత + అద్రి = శీతాద్రి — ఇది ఏ సంధి ?

(ఎ) గుణ (బి) త్రిక

(సి) సవర్ణదీర్ఘ (డి) అకార

జవాబు : ______________________

4. కృత, త్రేతా, ద్వాపర, ద్వారక — వీటిలో గుంపుకు చెందని పదమేది ?

(ఎ) కృత (బి) త్రేతా

(సి) ద్వాపర (డి) ద్వారక

జవాబు : ____________________

5. శ్రవ్య, దృశ్యమాధ్యమాలు — ఇది ఏ సమాసము ?

(ఎ) ద్విగు సమాసం (బి) ద్వంద్వ సమాసం

(సి) కర్మధారయ సమాసం (డి) తత్పురుష సమాసం

జవాబు : ____________________

6. లేఖ, జవాబు, ఒక దిక్కు — అను నానార్థమిచ్చు పదమేది ?

(ఎ) తూర్పు (బి) పడమర

(సి) ఉత్తరము (డి) దక్షిణం

జవాబు : ____________________

7. 'గృహం' — ఈ పదానికి వికృతి పదమేది ?

(ఎ) గీము (బి) గేము

(సి) గీయు (డి) గీరు

జవాబు : ____________________

8. ఉన్నదాని కన్న ఎక్కువగా వర్ణించు అలంకారము నేమందురు ?

(ఎ) స్వభావోక్తి (బి) రూపక

(సి) అతిశయోక్తి (డి) ఉపమా

జవాబు : ____________________

9. చంపకమాల పద్య గణములు ఏవి ?

(ఎ) న జ భ జ జ జ ర (బి) మ స జ స త త గ

(సి) స భ ర న మ య వ (డి) భ ర న భ భ ర వ

జవాబు : ____________________

[ Turn over

10. కి, కు, యొక్క, లో, లోపల — ఇది ఏ విభక్తి ప్రత్యయం ?

(ఎ) తృతీయా (బి) చతుర్థీ

(సి) పంచమీ (డి) షష్ఠీ

జవాబు : ______

11. 'పరియాచకం' — ఈ పదానికి రూపాంతర పదమేది ?

(ఎ) పర్యాచకం (బి) పరియాసకం

(సి) పరిహాసం (డి) పరితాపం

జవాబు : ______

12. 'ఉత్సాహం' — ఈ పదానికి వ్యతిరేక పదమేది ?

(ఎ) నిరుత్సాహం (బి) సాహసం

(సి) అత్యుత్సాహం (డి) ప్రోత్సాహం

జవాబు : ______

13. 'శిల్ప సౌందర్యం' — ఇది ఏ సమాసము ?

(ఎ) కర్మధారయ సమాసం (బి) ద్విగు సమాసం

(సి) బహువ్రీహి సమాసం (డి) తత్పురుష సమాసం

జవాబు : ______

14. 'పెనిమిటి' — ఈ పదానికి అర్థమేది ?

(ఎ) భర్త (బి) స్నేహితుడు

(సి) ప్రియుడు (డి) ప్రియురాలు

జవాబు : ______

15. లోక + ఉత్తర = లోకోత్తర — ఇది ఏ సంధి ?

(ఎ) సవర్ణదీర్ఘ (బి) త్రిక

(సి) గుణ (డి) ఉకార

జవాబు : ______

కింది ఖాళీలను సరియైన పదములతో పూర్తి చేయుము : 5 × 1 = 5

16. భార్యాబిడ్డల ........................................................................................ పాశము.

17. కరుణ గలుగు మానసమే ........................................................................ మందిరము.

18. రాసే భాషకు ........................................................................................ మూలం.

19. చెరువుకు చేరువగాను ........................................................కు దూరంగాను ఉండాలి.

20. అవధానమునకు ఆయువు పట్టు ..............................................................................

21. 'అ' విభాగమునకు సరిపడే సమాధానములను 'ఆ' విభాగము నుండి గ్రహించి జతపరచి రాయుము :

5 × 1 = 5

| అ | | ఆ | |
|---|---|---|---|
| 1) | య - వ - ర లు | a) | ఉభయాక్షరాలు |
| 2) | ఇ - టి - తి | b) | సరళములు |
| 3) | ం - ( - ః | c) | అనునాసికములు |
| 4) | గ - జ - డ - ద - బ | d) | యణ్ణులు |
| 5) | ఙ - ఞ - ణ | e) | ఔప విభక్తికములు |

జవాబు : 1) ____________________

2) ____________________

3) ____________________

4) ____________________

5) ____________________

ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యములో సమాధానాలు రాయండి : 10 × 1 = 10

22. ఆంధ్ర నౌకలు ఎక్కడ నాట్యమాడాయి ?

23. పులస్త్యబ్రహ్మ కొడుకు ఎవరు ?

24. వనజాప్త సుతుడు ఎవరు ?

25. సన్యాసి అర్జును నెక్కడ చూశానన్నాడు ?

26. కృతయుగంలో ధర్మం ఎన్ని పాళ్లుండింది ?

27. ఆత్మకథ అంటే ఏమిటి ?

28. 'విసంధి వివేకం' అనే పుస్తకాన్ని ఎవరు రచించారు ?

29. రామోజీ ఫిల్మ్‌సిటి ఎక్కడ ఉంది ?

30. కాళ్లగట్టి పరుగిడు మనేటటు వంటి అవధానాంశమేది ?

31. అరబ్బులు ఏ వృత్తిలో పేరు గడించారు ?

కింది ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యములలో సమాధానములు రాయుము : $15 \times 2 = 30$

32. మాతృదేశం ముందు దేనికి జంకం ?

33. గంటల ధ్వనిలో ఏమని వినిపించింది ?

34. పండితుడు ఎలాంటి వాడు ?

35. మూర్ఖ జన చిత్తము తెల్పడం దేనికంటే కష్టమో తెల్పండి.

36. ‘అర్జునుడు’ అనే మాటకు మీ పాఠ్యభాగములో వాడిన పదాలను తెల్పండి.

37. కలియుగంలో గురుశిష్యుల సంబంధం ఎలా ఉంటాయి ?

38. ఇప్పటి మనుషుల తత్వమెలా ఉంటుంది ?

39. పంతులుగారు రెవిన్యూ మంత్రిగా చేసిన ఘన కార్యాలేమిటి ?

40. జోగయ్యమామ కొడుకులను గురించి వాళ్ళ వ్యాపకాల్ని గురించి తెలపండి.

41. ప్రాచీన కాలంలో సమచారాన్ని ప్రజలకు ఎలా అందించేవారు ?

42. తన తండ్రి 'చదువుకోని జ్ఞాని' అని లక్ష్మీబాయికి ఎందుకు అనిపించేది ?

43. తెలుగు భాషాభివృద్ధికి దోహదపడిన ప్రసార మాధ్యమాలేవి ?

44. భరతుడు ప్రవేశించినపుడు ప్రతిమా గృహం ఎలాగుంది ?

45. అష్టావధానంలో వచ్చే అంశాలేవి ?

[ Turn over

46. మానవుడు ప్రాచీన కాలంలో మొక్కలను ఎన్ని వర్గాలుగా విభజించాడు ? అవి ఏవి ?

ఈ కింది సందర్భములను వివరించండి : $6 \times 3 = 18$

47. మేం ఉండగా నీ కెందుకీ తాపత్రయం ?

48. మనదొర యిల్లు దొడ్డపోగా నొప్పరికింపవచ్చునా !

49. బ్రతికి యున్న వారి ప్రతిమలను గూడ ప్రతిష్ఠింతురా !

50. ''హృదయములు చీల్చి చదువుడో సదయులార''.

51. ఏల బేల వైతివి యీ గుణంబేల నీకు.

52. గ్రహింప నసాధ్యము జన్మమర్మముల్.

ఈ కింది కవులయందు ఇద్దరిని మాత్రమే వారి కాలము, బిరుదము మరియు రచనలు వివరింపుము :

$2 \times 3 = 6$

— కీ. శే. దువ్వూరి రామిరెడ్డి
— పరవస్తు చిన్నయసూరి
— గడియారం వేంకట శేషశాస్త్రి

53.

54. ____________________

55. ఈ కింది వాక్యమునందలి అలంకారమును వివరింపుము : 3

గంగా యమునల నడుమ కుత్సిత నది వలె నీవుండ తగవు

56. ఈ కింది పద్యపాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్యపాదమో తెలుపుము : 3

దానము సేయగోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో

57. ఈ కింది పద్యమునకు సారాంశము రాయుము : 4

ఆకాశంబున - నుండి శంభుని శిరంబందుండి శీతాద్రి సు
శ్లోకంబైన హిమాద్రి నుండి భువి, భూలోకంబునందుండి య
స్తోకాంబోధి పయోధి నుండి పవనాంధోలోకమున్ జేరె గం
గా కూలం కష పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్.

58. ఈ కింది పద్యమును పాదభంగము లేకుండా రాయుము : 4

''ఆ యేమి ? యొక రాణి వాసమును ________________

________________ యౌద్ధత్య మోర్వన్ జుమీ''

లేదా

ఇల చదరంగ మందు ________________

________________ నగాధ సమాధి పేటికన్.

[ Turn over

కింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యములలో జవాబులు రాయుము : $3 \times 4 = 12$

59. ప్రకాశం పంతులుగారి రాజకీయ జీవితం గురించి వివరించండి.

60. ''ఎలిజబెత్ యుగం సామెతలకు స్వర్ణయుగం'' ఎలా ? తెల్పండి.

61. శిబి చక్రవర్తి డేగ నుండి పావురాన్ని కాపాడిన కథను తెల్పండి.

62. నీవు ముందిన విద్యాభ్యాసం కొనసాగించుటకు బదలీ పత్రము ( T.C. ) కోరుతూ మీ ప్రధానోపాధ్యాయునికి లేఖ వ్రాయుము. 5

63. ఈ కింది వానిలో ఏదేని ఒక విషయమును గూర్చి ఒక వ్యాసమును రాయుము : $1 \times 5 = 5$

— దూరదర్శిని - లాభ-నష్టాలు
— కుటీర పరిశ్రమలు
— గ్రంథాలయములు